# Voice of Global South Summit

January 06, 2023

## ప్రపంచ దక్షిణాది సదస్సు యొక్క గళం

జనవరి 06, 2023

కొత్త ఇంకా వినూత్న చర్యల్లో భాగంగా, 2023 జనవరి 12-13 తేదీల్లో భారత్ ప్రత్యేక వర్చువల్ సదస్సును నిర్వహించనుంది. "ఐక్యతా గళం, ఐక్యాతా ప్రయోజనం" అనే థీమ్ కింద ఈ "ప్రపంచ దక్షిణాది సదస్సు యొక్క గళం" అనేది ప్రపంచ దక్షిణాది దేశాలు తమ దృక్కోణాలు ఇంకా ప్రాధాన్యతనలను ఒక ఉమ్మడి వేదికపై పంచుకోవడానికి వారిని ఒక చోటికి తీసుకురావాలని తెలపెట్టింది. ఈ సదస్సులో 120కి పైగా దేశాలను పాలుపంచుకోవాల్సిందిగా ఆహ్వానించడం జరిగింది.

సబ్కా సాథ్, సబ్కా వికాశ్, సబ్కా విశ్వాస్ మరియు సబ్కా ప్రయాస్‌కు సంబంధించి ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ విజన్ ద్వారా ప్రేరణ పొందిన కార్యక్రమం ఇది, అలాగే భారత్ యొక్క వసుధైవ కుటుంబం అనే తత్వం ద్వారా ఆధారితమైనది.

ప్రపంచ దక్షిణాది సదస్సు యొక్క గళం చర్చల్లో భాగస్వామ్య దేశాల నుండి ఆవిర్భవించే విలువైన ఆలోచనలు ప్రపంచవ్యాప్తంగా తగిన గుర్తింపు పొందేలా చేయడానికి భారత్ కృషి చేస్తుంది.

అదేవిధంగా, జీ20కి భారత్ ప్రస్తుతం అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో, ఈ జీ20 ప్రక్రియలో భాగం కాని దేశాలు జీ20 నుంది తమ ఆలోచనలు అలాగే అంచనాలను పంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన మరియు బలమైన అవకాశాన్ని అందిస్తుంది. భారత్ యొక్క ఈ జీ20 అధ్యక్షత అనేది కేవలం మా జీ20 భాగస్వాములతో సంప్రదింపుల ద్వారా మాత్రమే రూపుదిద్దుకోకుండా, తమ గళాన్ని వినిపించే అవకాశం లేదని మా తోటి ప్రపంచ దక్షిణాది దేశాల వాణికి కూడా చోటు కల్పించేలా చేస్తామని భారత ప్రధాని చేసిన ప్రకటనకు అనుగుణంగా ఉంటుంది.

ఈ సదస్సులో పది సెషన్లను నిర్వహించనున్నారు. నాలుగు సెషన్లు జనవరి 12న, అలాగే ఆరు సెషన్లు జనవరి 13న నిర్వహించబడతాయి. ప్రతి సెషన్‌లో 10-20 దేశాలకు చెందిన నాయకులు/మంత్రుల భాగస్వామ్యం ఉండొచ్చని భావిస్తున్నారు.

ప్రారంభ మరియు ముగింపు సెషన్లు దేశాధినేత / ప్రభుత్వ స్థాయిలో నిర్వహించబడతాయి అలాగే ప్రధాన మంత్రి దీన్ని చేపడతారు. ప్రారంభ నాయకుల సెషన్‌కు "ప్రపంచ దక్షిణాది యొక్క గళం - మానవ కేంద్రక

అభివృద్ధి' అనే దాన్ని అలాగే ముగింపు నాయకుల సదస్సుకు 'ఐక్యతా గళం - ఐక్యతా ప్రయోజనం' అనే దాన్ని థీమ్‌గా ఎంచుకున్నారు.

వీటికి తోడుగా, 8 మంత్రుల స్థాయి సెషన్లు ఉంటాయి, వీటికి ఈ కింద పేర్కొన్న థీమ్‌లను ఎంచుకున్నారు:

- "ప్రజా కేంద్రక అభివృద్ధికి ఆర్థికపరమైన చేయూత" అనే థీమ్‌పై ఆర్థిక మంత్రుల సదస్సు
- "పర్యావరణానుకూల జీవనశైలులతో (లైఫ్-LiFE) వృద్ధి సంతులనం" అనే థీమ్‌పై పర్యావరణ మంత్రుల సెషన్
- "ప్రపంచ దక్షిణాది ప్రాధాన్యతలు - అనుకూలమైన వాతావరణానికి భరోసానివ్వడం" అనే థీమ్‌పై విదేశాంగ మంత్రుల సెషన్
- "ఇంధన భద్రత మరియు అభివృద్ధి - సుసంపన్నతకు రోడ్‌మ్యాప్" అనే థీమ్‌పై ఇంధన మంత్రుల సెషన్
- "స్థిరమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ నిర్మాణంలో సహకారం" అనే థీమ్‌పై ఆరోగ్య శాఖ మంత్రుల సెషన్
- "మానవవనరుల అభివృద్ధి మరియు సామర్థ్య నిర్మాణం" అనే థీమ్‌పై విద్యా మంత్రుల సెషన్
- "ప్రపంచ దక్షిణాదిలో ఏకరూపకతను అభివృద్ధి చేయడం - వాణిజ్యం, సాంకేతికత, పర్యాటకం మరియు వనరులు" అనే థీమ్‌పై వ్యాపార మరియు వాణిజ్య మంత్రుల సెషన్
- "జీ-20: భారత్ యొక్క అధ్యక్షతకు సంబంధించి సూచనలు" అనే థీమ్‌పై విదేశాంగ మంత్రుల సెషన్

ఈ సదస్సుకు సంబంధించిన మరిన్ని వివరాలు నిర్దిష్ట సమయంలో షేర్ చేయబడతాయి.

**జనవరి 06, 2023**

**న్యూఢిల్లీ**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.